క్లుప్తంగా

ఎమ్మెల్యే వాసుపల్లికి కార్పొరేటర్ పూర్ణిమ కృతజ్ఞతలు


ఎమ్మెల్యే వాసుపల్లిని సత్కరిస్తున్న కార్పొరేటర్ పూర్ణిమ

కంచరపాలెం : ఇటీవల జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా ఎన్నిక కావడానికి ప్రోత్స హించిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ శనివారం పార్టీ కార్యాయలంలో మర్యాదపూర్వకంగా కలిసి కృ తజ్ఞతలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు, విఘ్నేశ్వర కాంస్య విగ్రహాన్ని అందించారు. కార్యక్రమంలో వైఎ స్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కోడిగుడ్ల శ్రీధర్, వేళంగిణీరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ


ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న సాధిక్

జగదాంబ : చక్కటి విద్యతోనే మంచి జీవితం సొంతమవుతుందని జీవీఎంసీ 39వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ సాధిక్ అన్నారు. శని వారం వార్డులోని ప్రైమరీ పాఠశాలల విద్యా ర్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పెద్దపీట వేశారన్నారు. నియోజవర్గంలో అన్ని పాఠశాలలకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, అవసరమైన సామగ్రి అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ముందుగా వార్డులోని ప్రైమరీ పాఠశాలలకు పుస్తకాలు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

25న రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జేఏసీ సమావేశం

డాబాగార్డెన్స్ : ఏపీ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జేఏసీ, ఈపీడీసీఎల్ డిస్కం కార్యవర్గ సమా వేశం ఈ నెల 25న విశాఖలో గల వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్నట్టు జేఏసీ చైర్మన్ వీఎస్ఆర్‌కే గణపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి నిర్వ హించనున్న సమావేశానికి ఏపీ విద్యుత్ ఉద్యో గుల జేఏసీ కేంద్ర కార్యవర్గ ముఖ్య నాయకులు పాల్గొంటున్నట్టు తెలిపారు. డిస్కం పరిధిలో గల అన్ని కార్మిక సంఘాలు, అసోసియేషన్లు, డిస్కం ముఖ్య ప్రతినిధులు, జేఏసీ కార్యవర్గ సభ్యులు పాల్గొనాలని కోరారు.

వీజేఎఫ్ కార్యవర్గంపై టూటౌన్‌లో ఫిర్యాదు

అల్లిపురం : వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం కమిటీపై టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం రాత్రి ఫిర్యాదు నమోదైంది. సీనియర్ జర్నలిస్ట్ సుం కరి సూర్యనారాయణ, మరో ఆరుగురు జర్నలి స్టులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీజేఎఫ్ కార్యవ ర్గమైన అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, ఉపాధ్య క్షుడు నాగరాజు పట్నాయక్, సహాయ కార్య దర్శి దాడి రవికుమార్, కోశాధికారి పీఎన్ మూర్తి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లపై జర్నలిస్టులను నమ్మించి మోసం చేశారని, వీజేఎఫ్ నిధులను దుర్వినియోగం చేసినట్లు ఐపీసీ 420, 406 రెడ్ విత్ 34 సెక్షన్లపై కేసు నమోదు చేసినట్లు సీఐ బి.తిరుమలరావు తెలిపారు. కేసు దర్యాప్తు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

29న గర్భిణులకు ప్రత్యేక యోగా శిబిరం

ఏయూక్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం యోగా కేంద్రం, కృష్ణా హెల్త్ సెంటర్ సంయు క్తంగా ఈ నెల 29న గర్భిణులకు ప్రత్యేకంగా యోగా వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు విభాగా ధిపతి ఆచార్య కె.రమేష్‌బాబు తెలిపారు. కృ ష్ణా హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ వి.రఘురామ కృష్ణంరాజు సూచనలిస్తారన్నారు. రిజిస్ట్రేషన్ కోసం 91008 55823కు ఫోన్ చేయాలన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్లతో..

ఆరోగ్య భద్రత



భీమ్‌నగర్ డాక్టర్ వైఎస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం


కొబ్బరితోట డాక్టర్ వైఎస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- విశిష్ట సేవలందిస్తున్న డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ఆరోగ్య కేంద్రాలు
- అందుబాటులో స్పెషలిస్టు డాక్టర్లు
- ఇన్‌పేషెంట్ విభాగాలు ఏర్పాటు
- సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు

'నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు' అని ఒక పాత సినిమాలో పాట గత ప్రభుత్వాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితులు ఎలా ఉం డేవో చెప్పకనే చెబుతుంది. అప్పట్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులు లేక రోగులు ఇబ్బంది పడేవారు. కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత నిస్తోంది. ప్రతి 25 వేల మందికి ఒక ప్రాథమిక కేంద్రం ఉండాలనే ఆశయంతో ప్రతి వార్డులో ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి రోజువారీ స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రజలకు వైద్యం దగ్గర చేసింది. ఫలితంగా ప్రజలకు మెరుగైన సేవలం దుతున్నాయి.

అల్లిపురం : నియోజకవర్గంలోని 32, 33, 34 వార్డుల పరిధిలోకి వచ్చే భీమ్‌నగర్, కొబ్బరితోటలోని డాక్టర్ వైఎస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు స్థానికులకు చక్కటి సేవలందిస్తున్నాయి. ఇక్కడ సుమారు 60 రకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. అక్కడికక్కడే రోగులను పరీక్షించి, మం దులు అందజేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చక్కటి వైద్యం అందుతుండటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అనారోగ్యానికి గురైతే కేజీహెచ్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం అర్బన్ క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చిన తర్వాత అంత దూరం వెళ్లాల్సిన పనిలేదని స్థానికులంటున్నారు. ఇక్కడే అన్ని రకాల సేవలు అందుతున్నాయని సంతృ ప్తి వ్యక్తం చేస్తున్నారు. భీమ్‌నగర్‌లో రోజువారీ ఓపీ 40 నుంచి 60 కాగా.. కొబ్బరితోట పీహెచ్‌పీలో రోజువారీ ఓపీ 60 నుంచి 80 వరకు ఉంటుంది.


చిన్నారిని పరీక్షిస్తున్న మెడికల్ ఆఫీసర్

అర్బన్ క్లినిక్‌లలో అందే స్పెషలిస్ట్ సేవలు (భీమ్‌నగర్‌లో)	
సోమవారం :	అబ్సెటెట్రిక్స్, గైనకాలజీ, పల్మనాలజీ, జనరల్ సర్జన్
మంగళవారం:	జెరియాట్రిక్స్
బుధవారం :	ఆర్థోపెడిక్స్, డెర్మటాలజీ చర్మవ్యాధులు) (మధ్యాహ్నం 2 నుంచి)
గురువారం :	ఈఎన్‌టీ, డెర్మటాలజీ (చర్మవ్యాధులు) (మధ్యాహ్నం 2 నుంచి)
శుక్రవారం :	పీడియాట్రిక్స్
శనివారం :	జనరల్ మెడిసిన్

సేవలు భేష్..



డాక్టర్ వైఎస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలు బాగున్నాయి. ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ప్రతి రోజు ఒక స్పెషలిస్ట్ డాక్టరు అందుబాటులో ఉంటున్నారు. చక్కగా చూస్తున్నారు. మందులు ఉచితంగా అందిస్తున్నారు. సంతోషంగా ఉంది. కానీ షుగర్ పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్ టెక్నీషియన్ ఉదయం 6 గంటలకు వస్తే పేషెంట్లకు ఇబ్బందులు ఉండవు. అధికారులు సరిచేస్తే బాగుటుం ది. -కె.పద్మ, కొబ్బరితోట

అందుబాటులో స్పెషలిస్ట్ డాక్టర్లు..



ప్రతి రోజు అర్బన్ హెల్త్ క్లిని క్‌లో ఒక స్పెషలిస్ట్ డాక్టర్ అం దుబాటులో ఉంటున్నారు. ఏ రోజు ఏ డాక్టర్ ఉంటారన్నది బోర్డు డిస్‌ప్లేలో పెడుతున్నాం. రోజుకి సుమారు 40 నుంచి 60 మంది ఓపీకి వస్తున్నారు. వారికి అవ సరమైన వైద్యం, మందులు అందజేస్తున్నాం. క్లినిక్‌లో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయి.

– డాక్టర్ వట్టి నర్మద, మెడికల్ ఆఫీసర్

అందరికీ సంక్షేమం.. సీఎం జగన్ చలవే

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్


లబ్ధిదారుకు ధ్రువపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

డాబాగార్డెన్స్ : అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అం దుతున్నాయంటే.. అది సీఎం జగన్ చలవే అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. జీవీఎం సీ 37, 38 వార్డుల్లో శనివారం నిర్వహించిన జగ నన్న సురక్ష కార్యక్రమంలో పలువురికి పలు రకాల ధ్రువపత్రాలు అందజేశారు. 37వ వార్డు ఫిషింగ్ హార్బర్ రోడ్డు గాంధీ బొమ్మ వద్ద గల జీవీఎంసీ కమ్యూనిటీ భవన్‌లో ఆ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్‌తో కలిసి పత్రాలు అందజేసి మాట్లా డారు. వార్డులో 5 సచివాలయాల పరిధిలో 4 వేలకు పైగా ఇళ్లను సందర్శించినట్లు తెలిపారు. 1636 సమ స్యలు గుర్తించి, వాటిలో 1451 పనులు పూర్తి చేసి సర్టిఫికెట్లు అందజేశామన్నారు. జగనన్న సురక్షతో ప్రజల్లో జగనన్నపై మరింత నమ్మకం ఏర్పడింద న్నారు. సర్టిఫికెట్ల పరంగా, పథకాల పరంగా సమస్య ఉంటే జగనన్న సురక్ష ద్వారా పరిష్కరి స్తారని తెలిపారు. కుల, ఆదాయ, జనన, వివాహం , ఫ్యామిలీ మెంబర్, డెత్, బియ్యం కార్డులు, కుటుం బాల విభజన, సీసీఆర్సీ, మ్యూటేషన్లు, ఫోన్ నంబ రుకు ఆధార్ లింకేజీ సర్టిఫికెట్లు ఇలా ఎటువంటి ఫీజు లేకుండా ఉచితంగా అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని జగనన్నకు, వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు నొల్లు పోతుస్వామి, జేసీఎస్ ఇన్‌చార్జి పీతల వాసు, పార్టీ నాయకులు మీసాల అశోక్‌కుమార్, ఆకుల యేసు, కాసారపు వాసు, రామరాజు, వెంకటలక్ష్మి, ఆదిలక్ష్మి, ఆనంద్, రమణ, రోజా, శ్రావణ్, అచ్యుత్, అప్పన్న, దేవానంద్, ముజీబ్‌ఖాన్, బొడ్డేటి ప్రసాద్, బోని దేవా, లండా రమణ, ఆదివిష్ణు, జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఈఈ రమణమూర్తి, ఏపీడీ పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

38వ వార్డులో..

38వ వార్డు పరిధి టౌన్‌హాల్ ప్రాంగణంలో నిర్వ హించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొన్నారు. వార్డు పరిధి 5 సచివాలయాల్లో 1981 సమస్యలు గుర్తించి నమోదు చేయగా, వీటిలో 1740 పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సంకాభక్తుల సన్యాసిరావు, 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీం ద్రభరత్, జగన్నాథస్వామి ఆలయ ధర్మకర్తల మం డలి చైర్మన్ మారోజు శ్రీనివాస్, బెహరా వెంకటర త్నం, గురజాపు రవి, సారిపల్లి అరుణ, పిల్లా అప్పారావు, వల్లి శ్రీనివాసరావు, రాజాపాత్రుడు, సత్యానందం, చేపల రాజు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవికి పూజలు



విశేష అలంకరణలో బల్లిగిరి వెంకన్న
ప్రత్యేక అలంకరణలో గోదాదేవి అమ్మవారు

అల్లిపురం : గోదాదేవి జన్మదిన పూజలు శనివారం వెంకటేశ్వరమెట్ట, శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివా రిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. సాయంత్రం దేవాలయ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తుల గోత్రనామాలతో సహస్రనామాభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహిళల కోలాటం, విష్ణు సహస్రనామాలతో ఆ ప్రాంతం గోవింద నామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

సెయింట్ పీటర్స్ చర్చిలో ఎపిస్కోపల్ ఉత్సవాలు

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం సెయింట్ పీటర్స్ చర్చిలో శనివారం రెవరెండ్ ఫాదర్ జొన్నాడ జాన్ ప్రకాశ్ నేతృత్వంలో ఎపిస్కోపల్ సిల్వర్ జూబ్లీ మహోత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. విశాఖ ఆర్చి బిషప్ రెవరెండ్ ఫాదర్ మల్లవరపు ప్రకాశ్ బిషప్‌గా 25 వసంతాలు పూర్తి చేసుకున్న సం దర్భంగా ఈ ఉత్సవాలు నిర్వహించారు. విశాఖలో గల మత గురువులు, కన్య స్త్రీలు, క్రైస్తవ సోదరులు దివ్యబలి పూజలు సమర్పించారు. ముందుగా బిషప్ మల్లవరపు ప్రకాశ్‌ను జ్ఞానాపురం వీధుల్లో ఊరేగిం పుగా వేదిక వద్దకు తీసుకెళ్లారు. యావత్ విశాఖకే కాకుండా ఇక్కడి క్రైస్తవ ప్రజలకు కాపరిగా ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు కృపతో క్రైస్తవ ప్రజలకు సేవ చేసే భాగ్యం దొరకడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మత గురువులు, కన్య స్త్రీలు, క్రైస్తవ సోదరులు, పలు పాఠ శాలల విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన


ఫెర్రీరోడ్డులో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న మహ్మద్ సాధిక్

జగదాంబ : వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభి వృద్ధి సాధ్యమని జీవీఎంసీ 39వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ సాధిక్ అన్నారు. శనివారం వార్డులో జరు గుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలిం చారు. పాతనగరానికి ఆనుకుని పోర్టు నిర్మిస్తున్న నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణం వల్ల ఫెర్రీరోడ్డులో నివ సిస్తున్న ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సముద్రం నుంచి వచ్చే నీరు వెనక్కి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కెనాల్ పక్కనే ఉండడంతో నిర్మాణ పనులు నాణ్య తతో కూడుకుని ఉండాలని సూచించారు. అలాగే వార్డులో పూర్వం నిర్మించిన స్కీం ఇళ్లు శిథిలావస్థకు చేరుకోవడంతో జీవీఎంసీ నిధులతో వాటికి జరుగు తున్న మరమ్మతులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అప్పగించాలన్నారు. వార్డులో ఇప్పటికే కాలువలు, తాగునీటి పైపులు, రహదారులు, సీసీరోడ్లు, వీధిలైట్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. మరింత అభివృద్ధికి చర్యలు తీసు కుంటున్నామని సాధిక్ తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ట్రైనీ ఐపీఎస్‌లకు అవగాహన


ట్రైనీ ఐపీఎస్‌లకు అవగాహన కల్పిస్తున్న సీపీ డాక్టర్ త్రివిక్రమ్‌వర్మ

అల్లిపురం : మాడ్యూల్ ట్రైనింగ్‌లో భాగంగా 22 మంది ట్రైనీ ఐపీఎస్‌లు నగరానికి విచ్చేసారు. ఈ మేరకు నగర పోలీస్ కమిషనరేట్ సమావేశ మంది రంలో శుక్రవారం పోలీస్ కమిషనర్ డాక్టర్ సీఎం త్రివిక్రమ్‌వర్మ అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన నగర ప్రాముఖ్య తను, పోలీస్ విధులు తదితర అంశాలను వారికి విజువల్స్‌తో సహా వివరించారు. ట్రైనీ ఐపీఎస్‌ల అనుమానాలను కమిషనర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఇంటిలిజెన్స్ బ్యూరో అధికారులు, కోస్టల్ పోలీసు అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ట్రైనింగ్ సిబ్బందికి కమిషనర్ మెమొంటోలు అం దజేసి అభినందిచారు.

వైభవంగా బంగారమ్మ ఉత్సవాలు


అమ్మవార్లకు ఉపారం తీసుకెళ్తున్న చిన్నారి


చదును పట్టు నుంచి ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

డాబాగార్డెన్స్ : దిబ్బలపాలెం, చందకవీధి, పీ అండ్ టీ క్వార్టర్స్ గ్రామదేవత బం గారమ్మ పండగ మహో త్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తు న్నారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలయ చదును పట్టు వద్ద బంగారమ్మకు, సత్తెమ్మకు విశేష పూజలు జరిపారు. సాయంత్రం 4 గంటలకు చదును పట్టు వద్ద సత్తెమ్మకు ప్రత్యేక పూజలు చేసి అనంతరం దండుబజార్, పీ అండ్ టీ క్వార్టర్స్, చం దకవీధి, దిబ్బలపాలెం, జగదాంబ జంక్షన్, ప్రకాశ రావుపేట, జడ్జికోర్టు, సింగ్ హోటల్ జంక్షన్ మీదుగా పితానిదిబ్బలో వెలసిన బంగారమ్మ గుడి వరకు ఊరేగింపుగా వెళ్లి ఉపారం అందజేశారు. రాత్రి 7 గంటల నుంచి దండుబజార్ డౌన్ రోడ్డులో ఏర్పాటు చేసిన కళా వేదిక ప్రాంగణం వద్ద రోషన్ లాల్ ఆర్కెస్ట్రా నిర్వహించారు.

నేడు మరిడమ్మకు పూజలు..

ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 5 గం టలకు మరిడమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపారం అందజేయనున్నారు. సాయంత్రం 6 గంట లకు సాంస్కృతిక కార్యక్రమాలు, అర్ధరాత్రి 12 గం టలకు గ్రామ పురవీధుల్లో ఉజిడి బండి తిప్ప నున్నారు. అప్పటి నుంచి తొలేళ్ల ఉత్సవం ప్రారం భించనున్నట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ చందక అప్ప లరాజు తెలిపారు.

పూర్ణామార్కెట్ జలమయం


నదిని తలపిస్తున్న పూర్ణామార్కెట్ రహదారిపై రాకపోకలు సాగిస్తున్న స్థానికులు

- నీట మునిగిన రహదారులు
- ఇబ్బంది పడ్డ ప్రజలు, వాహన చోదకుల

జగదాంబ : శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పూర్ణామార్కెట్ రహదారులన్నీ జల మయం అయ్యాయి. సాయంత్రం కురిసిన భారీ వర్షంతో జీవీఎంసీ 35వ వార్డు బౌడారారోడ్డు, రామకృష్ణా రోడ్డు, వెలంపేట, రామకృష్ణ జంక్షన్‌తో పాటు పలు రహదారులు నీట మునిగాయి. లోతట్టు ప్రాంతమైన పూర్ణామార్కెట్ రోడ్లన్నీ నదుల్లా కనిపి స్తున్నాయి. జగదాంబ, కేజీహెచ్, ఏవీఎన్ కాలేజీ తదితర ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీరు ఇక్కడి ఎస్ఆర్ కెనాల్‌కు వెళ్లడంతో పరిసర ప్రాం తాల అండర్ గ్రౌండ్ డ్రైనేజీలన్నీ పొంగిపొర్లుతు న్నాయి. దీంతో వినియోగదారులు, వాహన చోదకులు ఇబ్బందులకు గురయ్యారు. కొద్దిసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. తర్వాత నీటి ప్రవాహం కెనాల్‌కు మళ్లడంతో రహదారులపై నిలిచిపోయిన నీరంతా కాల్వల్లోకి వెళ్లిపోయింది.

పేదలకు నిత్యావసరాల పంపిణీ


పేద కార్మికులకు నిత్యావసరాలు అందజేస్తున్న ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు

డాబాగార్డెన్స్ : శనివారం ఇందిరాగాంధీ మున్సి పల్ స్టేడియంలో పని చేస్తున్న పేద కార్మికులకు బియ్యం, నిత్యావసర సరకులను ఆదరణ చారిట బుల్ ట్రస్ట్ సభ్యుడు బనీత్ జన్మదినోత్సవాన్ని పుర స్కరించుకుని అందజేశారు. 30వ వార్డు వైఎస్సా ర్‌సీపీ నాయకుడు, కేవీఎస్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కోన శంకర్ చేతుల మీదుగా ఈ పంపిణీ జరిగింది. కార్యక్రమంలో ఆదరణ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సీహెచ్ ప్రకాష్, గణేష్, జైభీమ్ కన్వీనర్, అవంతి కంప్యూటర్స్ డైరెక్టర్ కోన ప్రకాష్ పాల్గొన్నారు.

ఏయూలో ఆర్పీ పట్నాయక్


సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్‌ను సత్కరిస్తున్న రిజిస్ట్రార్ కృష్ణమోహన్

ఏయూక్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని సినీ సంగీత దర్శకుడు ఆర్.పి. పట్నాయక్ శనివారం సం దర్శించారు. ఏయూలో తాను చదువుకున్న రోజులు, వర్సిటీ హాస్టల్స్‌లో గడిపిన సమయం, ఏయూలో నిర్వహించిన సాంస్కృతిక సమ్మేళనంలో పాల్గొన్న రోజులను ఆయన గుర్తు చేసుకున్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సినీ సంగీత రంగానికి నిపుణులను అం దించే విధంగా వర్సిటీలో నిర్వహిస్తున్న సౌండ్ ఇం జినీరింగ్ కోర్సులు, నూతనంగా ఏర్పాటు చేసిన డీజీ ఎస్ స్టూడియో తదితర అంశాలను రిజిస్ట్రార్ ఆయ నకు వివరించారు. ఏయూ సాధిస్తున్న ప్రగతిపై ఆర్.పి పట్నాయక్ అమితమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు. వర్సిటీ తరఫున ఆర్.పి. పట్నాయక్‌ను సత్క రించారు. కార్యక్రమంలో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అధ్య క్షుడు ఆచార్య ఎస్.ఏ.డి. పాల్, కార్యదర్శి నరవ ప్రకా శరావు తదితరులు పాల్గొన్నారు.

'పోలవరం జాప్యంతో.. ఏపీకి చెడ్డ పేరు'

మహారాణిపేట : ఏపీకి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయకపోవడం వల్ల రాష్ట్రానికి చెడ్డ పేరు వస్తుందని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. శనివారం టీడీపీ కార్యాల యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం జగ న్మోహన్‌రెడ్డికి 21 ప్రశ్నలను ప్రతికాముఖంగా విడు దల చేశారు. ఈ ప్రశ్నలకు సీఎం సమాధానం చెప్పాల న్నారు. రివర్స్ టెండరింగ్ విధానం వల్ల ఈ ప్రాజెక్టు పూర్తి కావడం లేదన్నారు. ప్రభుత్వం సరిగా వ్యవహ రించకపోవడం వల్ల మూడు వేల టీఎంసీలు నీరు వృ థాగా సముద్రం పాలు అవుతుందన్నారు. పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

సెమిస్టర్ పుస్తకాల పంపిణీ

ఏయూక్యాంపస్: పాఠశాల విద్యాశాఖ అందించిన పాఠ్యపుస్తకాల పంపిణీని కలెక్టర్ ఎ.మల్లికార్జున శని వారం ప్రారంభించారు. శివాజీపాలెంలోని జీవీఎం సీ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి పిల్లలకు వీటిని అందజేశారు. ఈ సందర్భం గా విద్యార్థుల విద్యా ప్రగతిని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల వర్క్‌బుక్స్, ప్రభుత్వం ప్రవేశపెట్టిన టోఫెల్ టీచింగ్ పరిశీలించారు. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు ఉత్సాహంగా సమా ధానమిచ్చారు. విద్యార్థులను తీర్చిదిద్దుతున్న విధా నంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులను అభినం దించారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు


గంబూషియా చేప పిల్లలను నూతిలో వేస్తున్న కార్పొరేటర్ విల్లూరి

జగదాంబ : వ్యాధులను వ్యాపింపజేసే దోమల నివారణ కార్యక్రమాన్ని జీవీఎంసీ 35వ వార్డులో శనివారం ప్రారంభిం చారు. జీవీఎంసీ ఏఎం హెచ్‌వో సత్యనారాయణ ఆధ్వర్యంలో వార్డులో ఉన్న నూతుల్లో చేపపిల్ల లను వేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు మాట్లాడుతూ జ్వరాల సీజన్ కావడంతో ఆరోగ్యం పట్ల అప్రమ త్తత తప్పనిసరి అన్నారు. వ్యాధులను వ్యాపింప జేసే దోమలను అరికట్టేందుకు గంబూషియా జాతి చేపపిల్లలను వాడుతున్నట్లు తెలిపారు. దోమలు పెట్టిన లార్వా (గుడ్లను) ఆ చేపలు తినడం వల్ల దోమలు వ్యాప్తి చెందవని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జీవీఎంసీ మలేరియా విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

100 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన


100 మీటర్ల జాతీయ జెండాను పదర్శిస్తున్న సంతపాలెం పాఠశాల విద్యార్థులు

ఆరిలోవ: జీవీఎంసీ 12వ వార్డు పరిధి సంతపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం 100 మీటర్ల జాతీయ జెం డాతో ప్రదర్శన చేప ట్టారు. భారతీయ పతాక ఆమోద దినోత్సవం సంద ర్భంగా పాఠశాల ఉపా ధ్యాయులు విద్యార్థులతో ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సిరికి శ్రీనివాస రావు మాట్లాడుతూ పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకాన్ని 1947 జూలై 22న రాజ్యాంగ పరిషత్ ఆమోదించిందన్నారు. జాతీయ పతాకం గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టి నట్లు వెల్లడించారు. ఉపాధ్యాయులు పద్మావతి, వాణి, విజయభాను తదిత రులు పాల్గొన్నారు.